ప్రతిఘటనతో సాగే సమరశీల ప్రజా పోరాటాలే దోపిడీ పాలనను నిలవరిస్తాయి

అమరవీరుల 45వ స్మారక సభలో సీపీఐ యం.యల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వై.కొండయ్య

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాట యోధులు వారి తుది శ్వాస వరకూ సాగించిన పోరాట తెగువను నేటి తరం అందిపుచ్చుకుని మరింత పోరాట దీక్షతో వర్తమాన పోరాటాల్లో సాగినప్పుడే ఆ అమరులకు మనం నిజమైన నివాళులు అర్పించన వాళ్ళమవుతామని సిపీఐ యం.యల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వై.కొండయ్య అన్నారు. శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాట కాలంలో అమరత్వం పొందిన పోరాట వీరుల నెత్తుటి స్మృతిగా చరిత్రలో నిలిచిపోయిన అమరవీరుల స్థూప నిర్మాణానికి బుధవారం 45 యేళ్ళు పూర్త వుతున్న సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఉద్యమనేల ఉద్దానం గణపతి నగర్ లో మర్రిపాడు అమరవీరుల స్మారక స్థూపం వద్ద తామాడ గణపతి అమరత్వం పొందిన వర్ధంతి రోజున సిపిఐ యం యల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ నిర్వహించి శ్రీకాకుళ అమరవీరుల 45వ స్మారక సభలో ప్రధాన వక్తగా పాల్గొన్నారు.

అర్ధవలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం, సమ సమాజ నిర్మాణం కోసం భారత విప్లవోద్యమ నిర్మాణంలో అశువులు బాసిన అమరవీరులందరికీ సభ జోహార్లతో నివాళులు అర్పించారు. అనంతరం ఆయన నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి ఆశయాల వెలుగులో నడవాలని కొండయ్య పిలుపునిచ్చారు. భారతదేశంలో ఆరెస్సెస్ బీజేపీ మతోన్మాద పాలన ఫాసిజాన్ని అమలు చేస్తోందనీ రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నియంత మోడీ పాలనకు వంతపాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేస్తోందని విమర్శించారు. నిర్బంధాలను అధిగమిస్తూ ప్రజలు నిత్యం సంఘటితంగా సమస్యలపై సమరశీలంగా ప్రతిఘటనా పోరాటాన్ని సాగించడం ద్వారానే ఈ దోపిడీ పాలకవర్గాల దాష్టికాన్ని ఎదుర్కోగలుగుతామని అన్నారు. పాలక ప్రతిపక్షాలు సైతం మోడీకి భజన చేస్తూ ప్రజలను వంచిస్తున్నాయని విమర్శించారు. అంతకు ముందు విప్లవ కవి సుబ్బారావు పాణిగ్రాహి జీవిత సహచరిణి సురేఖా పాణిగ్రాహి ఎర్ర జెండాను ఎగరవేశారు. సీపీఐ యం.యల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు గౌరకల బాలకృష్ణ అధ్యక్షత వహించిన సభలో న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ , అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, పీవో డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ మాట్లాడుతూ ఉద్దానం ప్రజలను పట్టి పీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రజలు ఉమ్మడి పోరాటాలను సాగించాల్సి ఉందన్నారు. కుత్తుం వినోద్ నేతృత్వంలో అరుణోదయ కళాకారులు, ప్రజా కళామండలి కళాకారులు విప్లవ సాంస్కృతిక ప్రదర్శనలను ఇచ్చారు. ఉత్తరాంధ్ర మహిళా సంఘం గౌరవాధ్యక్షులు పి.అరుణ, ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నీలకంఠం సౌహార్ద సందేశాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకెయంయస్) జిల్లా నాయకులు రాపాక మాధవరావు, న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు నేతింటి నీలంరాజు, పీవోడబ్ల్యూ జిల్లా నాయకులు కుత్తుం హేమమ్మ, ఐఎఫ్ టీ యు జిల్లా నాయకులు బర్ల గోపి, పీ వై యల్ జిల్లా నాయకులు సార జగన్, అరుణోదయ నాయకులు కుత్తుం ఢిల్లీరావు, రచయితలు నిశితాసి, బద్రి కూర్మారావు, న్యూ డెమోక్రసీ పార్టీ కార్యకర్తలు బగ్గు భాస్కరరావు, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె.అప్పయ్య, కర్ర అప్పారావు, గర్ధం కామేశ్వర రావు, రెయ్య సింహాద్రి, మల్లేశ్వర రావు, బుడత మొగలింగం, బొడ్డు భాస్కర రావు, పున్నయ్య, మురిపింటి లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు పదిలం

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

విశాలాంధ్ర - ఆమదాలవలస : చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు ముడిపడి ఉందని టిడిపి అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరిట కొత్తవలసలో జనసేన టిడిపి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బీసీలను వైసిపి అనగదొక్కిందని విమర్శించారు. చంద్రబాబు హయాంలో బీసీలకు కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచామని వైసిపి అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల వారిని అనగదొక్కారని తెలిపారు. బడుగు బలహీన వర్గాల వారికి టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. మాజీ సర్పంచ్ గురుగుబెల్లి మోహన్ రావు ఆధ్వర్యం కొత్తవలస గ్రామంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో కొత్తవలస గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సనపల డిల్లేశ్వరరావు నూకరాజు తమ్మినేని చంద్రశేఖర్ తమ్మినేని సుజాత అన్నెపు భాస్కరరావు బొడ్డేపల్లి గౌరీపతి రావు బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ తమ్మినేని అప్పలనాయుడు కోరుకొండ వెంకటరమణ జనసేన పార్టీ నాయకులు వీరఘట్టపు బాలమురళి, మురపాక రాజశేఖర్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

పల్లిసారథి డీలర్ మృతి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం పల్లిసారథి గ్రామానికి చెందిన బెల్లాల మోహనరావు(53) మృతి చెందారు. ఆయన మృతి పట్ల మండలం డీలరు సంఘం అధ్యక్షుడు తవిటయ్య, కోనేరు కామేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండల రెవిన్యూ సిబ్బంది కూడా ప్రగాఢసానుభూతి తెలిపారు.

30 గంటల మహాధర్నా జయప్రదం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు

విశాలాంధ్ర - టెక్కలి : కార్మిక, కర్షక, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు కోరారు. బుధవారం టెక్కలి మండలం తొలుసూరుపల్లి రోడ్డులో గల ఏ.ఐ.టి.యు.సి.కార్యాలయం ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలన్నింటికీ మద్దతు ధర కల్పించాలని, వ్యవసాయ పంపు సెట్లుకు ప్రీఫెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించరాదని, కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. కరువు ప్రాంత రైతులను పంటల బీమా పథకం వర్తింప చేయాలని, పంట రుణాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులకు ఆదుకోవాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రూ.26 వేలు కనీస వేతనం అందించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పనులు కల్పించి, రూ.600 లు వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక, కర్షక, సామాన్య మధ్య తరగతి ప్రజలకు కనీస అవసరాలు విద్య, వైద్యం, కూడు, గూడు ఉచితంగా అందించాలని కోరారు. ప్రతీ పేద వానికి నివాస గృహం అందించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న మోడీ, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలకు నిరసన ద్వారా గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. మహాధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.రైతు సంఘం జిల్లా నాయకులు తమిరి భుజంగ రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల పోలారావు, రవి, యువజన సమైఖ్య నాయకులు ప్రభుదేవ్ బెహరా, చింతలగార భూపోరాట నాయకులు తిర్లంగి రాజేష్, బమ్మిడి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట జగన్‌తోనే సాధ్యం : ఎంపీపీ

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్రంలో అభివృద్ధికి, సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దపీట వేస్తున్నారని అన్ని వర్గాలను ఆదుకుంటున్నారని ఏ ఒక్కరిని విస్మరించడం లేదని అందుకే ఈ రాష్ట్రానికి జగన్ మళ్లీ కావాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు సోంపేట మండలం మాకన్నపురంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటి వరకు మాకన్నపురం పంచాయతీకి 25 కోట్ల రూపాయలను ప్రజలకు నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా లబ్ధి చేకూర్చారని అన్నారు. గతంలో పెన్షన్ ఎప్పుడు వచ్చేదో తెలియదని, ఇప్పటి ప్రభుత్వంలో మాత్రం ప్రతి నెల 1వ తారీఖున సూర్యోదయానికి ముందే పెన్షన్ అందుతుందని అన్నారు. ఇటువంటి ప్రభుత్వం ఇంతవరకు ఎన్నడూ చూడలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు శిలగాన భాస్కరరావు, ఎఎంసి చైర్మన్ బతకల మోహనరావు, సర్పంచ్ విశ్వనాధం, తులసీరావు, ఢిల్లీరావు పాల్గొన్నారు.

ఓటు హక్కులో యువత భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - కవిటి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటు హక్కులో భాగస్వామి అవ్వాలని తాసిల్దార్ పి శేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఎస్ వి జె,బి ఎస్ ఆర్ కళాశాలల్లో ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆయా కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - రణస్థలం : మండలం రణస్థలం పంచాయతీలో ఇటీవల స్వర్గస్తులైన పైడిపిల్లి అప్పారావు కుటుంబ సభ్యులకు ఆర్థి సాయంగా, రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఛాంబర్ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు 50 కేజీల రైస్ అందించి వారికి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, వార్డు మెంబర్ పెద్ది చిన్నారావు, అప్పా రావు, సీతారాం, పైడిపిల్లి సంతు, పైడిపిల్లి గౌరీ, పైడిపిల్లి రమణ, పైడిపిల్లి శ్రీను కుటుంబ సభ్యులు పెద్దలు యువత పాల్గొన్నారు.

శాతశాతం హామీలు అమలు చేసే మొదటి సిఎం 'జగన్ మోహన్ రెడ్డే'

స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - పొందూరు : నాడు ప్రతిపక్ష నేత హెూదాలో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రజా సంకల్ప పాదయాత్రకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ప్రజల సమస్యను ప్రత్యక్షంగా చూసి నేను విన్నాను నేను ఉన్నాను అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానంటూ భరోసా కల్పించారన్నారు. ప్రభుత్వం వచ్చాక ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఇచ్చిన హామీలను శత శాతం నెరవేర్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం నందివాడ సచివాలయం పరిధిలోని నరసాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందిన పథకాలను వివరిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మజ్జి శైలజ, స్థానిక నాయకులు రౌతు పాపి నాయుడు, రౌతు రాములు, రౌతు అశిరి నాయుడు, రౌతు ఈశ్వరరావు, పిన్నింటి దుర్గారావు, కలిసెట్టి ప్రసాద్ నాయుడు, పిన్నింటీ అప్పన్న, పొన్నన సురేష్, పీన్నింటి భాస్కరరావు, రోనంకి శ్రీను జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షుడు పప్పల రమేష్ కుమార్, రాష్ట్ర వైసీపీ వాణిద్య విభాగ్ ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాఫ్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గాడు నాగ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాడన సునీల్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాబుతోనే భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : కేంద్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని సంతబొమ్మాలి మండలం తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్న అన్నారు. బుధ వారం బోరుభద్రలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పిన వెంకటేష్, వల్లభ వసంతరావు తదితరుల ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తుకు గ్యారంటీ ప్రమాణ పత్రం ముందుగానే తెలుగుదేశం పార్టీ ఇస్తుందని, అందులో భాగంగానే ఇంటింటికీ. ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోరుభద్ర పంచాయతీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలి

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జాతీయ బాస్కెట్‌బాల్ శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆ పోటీలకు పూర్తి స్థాయిలో సన్నద్ధమై ఆంధ్రప్రదేశ్ జట్టును విజయపథంలో నిలపాలని శ్రీకాకుళం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఛైర్మన్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. జాతీయ సీనియర్స్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ ప్రాబబుల్స్ జట్లకు శ్రీకాకుళం జిల్లా నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఇందులో పురుషుల జట్టుకు కె.జయకృష్ణ, మహిళల ఎండీ హాఫీజ ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రాబబుల్స్ జట్లకు శిక్షణా శిబిరాలు చిత్తురు జిల్లాలో ఈనెల 22 నుంచి నెలాఖరు వరకు జరగనున్నాయి. ఇప్పటికే వీరిద్దరు కోచింగ్ క్యాంప్ చీఫ్ కోచ్ వద్ద రిపోర్ట్ చేశారు. శిక్షణా శిబిరారల కోసం పయనమైన క్రీడా కారులకు సంఘ జిల్లా కార్యదర్శి, డీఎస్ఏ కోచ్ జి.అర్జున్ రావురెడ్డితో మంగళవారం రాత్రి కలిసి ఎమ్మెస్సార్ తన నివాసంలో వీడ్కోలు పలికారు. పోటీలకు వెళ్లేందుకు అవసరమైన సాయాన్ని అందించారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో శిబిరాల్లో రాణించి తుది జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కాగా ఇందులో కె.జయకృష్ణ ఎల్ఎన్‌పేటలో సచివాలయం ఉద్యోగి (సర్వేయర్)గా పనిచేస్తుండగా, ఎండీ హాఫీజ కానిస్టేబుల్ (దిశా పోలీస్‌స్టేషన్ (శ్రీకాకుళం)గా పనిచేస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి వీరిద్దరు పురుషులు, మహిళల జట్లకు ప్రాతినిధ్యం వహిస్తు జాతీయ స్థాయిలో రాణిస్తు వస్తున్నారు. మరోసారి జాతీయ పోటీలకు ఎంపికచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రాబబుల్స్ జట్లకు ఎంపికై.. శిక్షణా శిబిరాలకు హాజరయ్యారు.

విజయవాడలో జరుగు మహాధర్నాను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విజయవాడలో ఈ నెల 27, 28 తేదీలలో 30 గంటల పాటు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి కోరారు. బుధవారం స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద గల కామ్రేడ్ ఎన్.ఆర్ దాసరి క్రాంతి భవనంలో ఏఐటియుసి, ఏ.పి.రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల వ్యతిరేక చట్టాలు రద్దు చేసే వరకు పోరాడిన రైతులపై కేంద్రం ప్రభుత్వం కక్ష కట్టిందని రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో దిక్కు తోచని పరిస్థితిలో రైతుల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మరో పక్క కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 40 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా కుదించి కార్మిక హక్కులు కాలరాసిందన్నారు. మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించకపోగా, ప్రభుత్వ రంగంలోని విశాఖ స్టీల్ ప్లాంట్ సంస్థలన్నీ తెగ నమ్మడానికి పూనుకోవడం దుర్మార్గ మన్నారు. ఆధానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు రాయితీలు ఇచ్చి, పేదలపై పెను భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, రైతు సంఘం జిల్లా కన్వీనింగ్ కమిటీ నాయకులు చిక్కాల గోవింద రావు, కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ముడిదాన భాస్కర రావు, స్వదేశీ మత్స్య కార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధినిచ్చే అంశాలతో పీజీ పాఠ్యాంశాలు

వీసీ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్థులకు ఉపాధినిచ్చేలా పీజీ కోర్సుల పార్టీ అంశాల్లో మార్పులు అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు వర్సిటీలో బుధవారం వర్సిటీ ప్రిన్సిపాల్ విభాగపు సమన్వయకర్తలతో పీజీ కోర్సుల పాఠ్యాంశాలు నూతన అంశాల చేర్పు అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పీజీ సిలబస్ లో నైపుణ్య శిక్షణ అంశాలను పొందుపరచాలన్నారు. స్థానిక పరిశ్రమలు ఇతర వర్సిటీలతో సంయుక్తంగా అకాడమిక్ కార్యక్రమాలు రూపొందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మారిన డిగ్రీ కోర్సులకు అనుగుణంగా పీజీ బోధన పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టాలన్నారు. సమాజ అనుసంధాన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. నాడు - నేడు పేరిట రెండువేల క్రితం స్థితి తాజా పరిస్థితి వర్సిటీలో విభాగాల వారీగా రూపొందించిన నివేదికను రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి అందజేస్తామని చెప్పారు. వర్సిటీలో కొన్ని పరిశ్రమలతో కుదుర్చుకున్న అకాడమిక్ సంబంధిత పరస్పర ఒప్పందాలు (ఎం ఓ యు) పై విసి సమీక్షించారు. ఎస్ ఏ సి ఎల్, అరబిందో ఫార్మా, కృష్ణపట్నం సెక్యూరిటీ లిమిటెడ్ సంస్థలతో పీజీ కోర్సుల నిర్వహణ శిక్షణ కార్యక్రమాలు తదితర వాటిపై తాజా పరిస్థితులను ఆయా కంపెనీల ప్రతినిధులు శివకుమార్ శ్యాంప్రసాద్, మనోహర్ రెడ్డిలు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ ఎ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ సిహెచ్ రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనే సీఎం ఎందుకు కావాలంటే......

విశాలాంధ్ర-సారవకోట/జలుమూరు : జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం కుమ్మరిగుంట గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు 99శాతం నెరవేర్చినందుకు మళ్లీ మనకు జగనే కావాలి... రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పరుగులు పెట్టించినందుకు మళ్లీ మనకు జగనే కావాలి... రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం చేసి.. సామాజిక విప్లవాన్ని సృష్టించిన జగనే మళ్లీ మనకు కావాలని రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ నరసన్నపేట నియోజకవర్గ యువ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ను ఆవిష్కరించారు. అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, జెసిఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీ గునుపూరు రామారావు, వెలమల సింహాచలం, యాళ్ల శ్యామలరావు స్థానిక సర్పంచ్ అరియాపల్లి రాము, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య శంకర్, రావాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై జరిగే అన్యాయాలను సహించేది లేదు : ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గంలో వున్న దళితులపై అన్యాయాలు జరిగితే సహించేది లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు, బలగ రామారావు ఎమ్మెల్యే, కృష్ణదాస్‌ను కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, రామారావు మాట్లాడుతూ జలుమూరు మండలం పాగోడు పంచాయితీ కొత్తూరు గ్రామంలో దళితులకు జరుగుతున్న అన్యాయంపై వివరించారు. ఈ విషయమై కృష్ణదాస్ స్పందించి, ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో దళితుల కుటుంబాలకు శత శాతం న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారని, దళితులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని, మీకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ, ఉపాధ్యాక్షులు, సామ హిరణ్యారావు, ప్రధాన కార్యదర్శి, జామాన రామారావు, జాయింట్ సెక్రటరీ, ముంజేటి రాము, జిల్లా నాయకులు, పంచిరెడ్డి అప్పారావు, దాన అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఏపీకి మళ్ళీ మళ్ళీ సీఎం జగనన్నే : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర - హిరమండలం : ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ మళ్ళీ రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డే ఉండాలని పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి కోరారు. బుధవారం మండలంలోని అంబావిల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి అన్న కార్యక్రమా నికి ఎమ్మెల్యే రెడ్డిశాంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ జగనన్నే మళ్ళీ మళ్ళీ సీఎం ను చెయ్యాలని ఎన్ని కల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి అందుకే కావాలని పిలుపు నిచ్చారు. సచివాలయం పరిధిలో 525 కుటుంబాలకు గాను 11.50 కోట్లు లబ్ది వైస్సార్సీపీ ప్రభుత్వం చేకూరిందని తెలిపారు. అలాగే అంబావిల్లి రైతు భరోసా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శాంతి ప్రారంభించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ వారు ప్రతీ ఇంటికి వస్తుంటారని రాకుండా తరమి మేయాలని ప్రజలు ను కోరారు. అనంతరం వైస్సార్సీపీ జెండాను ఎగుర వేశారు. ఎంపీడీఓ బి.శైలజ, ఏవో బి సంధ్య, ఏడి బి.రాజగోపాల్ రావు, తహసీల్దార్ బి.మురళి మోహన్, వైస్సార్సీపీ నాయకులు ఎంపీటీసీ లుకలాపు సావిత్రమ్మ, గోళ్ళ నాగేశ్వరావు, శిమ్మ పాపయ్య, పొట్నూరు సింహ చలం, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోర్టుల్లో వాస్తవాలు బయటపడుతున్నాయి

టీడీపీ జిల్లా అధ్యక్షులు రవికుమార్

విశాలాంధ్ర - పొందూరు : చంద్రబాబునాయుడుపై వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా పెడుతున్న కేసులపై కోర్టుల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలకేంద్రంలో టీడీపీ కార్యలయంలో బుదవారం విలేఖ రులతో మాట్లాడారు. స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతిపై కోర్టు ఆధారాలు చూపక పోవడంపై ప్రశ్నించిందని అన్నారు. ఆధారాలు లేకుండా రిమాండ్లో ఉంచమనడంపై న్యాయమూర్తి ప్రశ్నించడంతో వైసీపీ కుట్రలు బయటపడ్డాయన్నారు. చంద్రబాబు బెయి ల్పై హైకోర్టు తీర్పును వైసీపీ ప్రభుత్వం, వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ ప్రజాధనాన్ని జీతంగా తీసుకుని వైసీపీ కార్యకర్తగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తారు. రవికుమార్తో పాటు మండలపార్టీ అధ్యక్షులుచిగిలిపల్లి రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎ. చినరంగ. మండలపార్టీ ఉపాధ్యక్షులు బాడాన శేషగిరినాయుడు , కాలెపు శ్రీను పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా భారతమ్మ

విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు, సారవకోట మండలాలకు సంబంధించి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలిగా గొండేల భారతమ్మను నియమిస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విషయాన్ని భారతమ్మ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా బొంగు కొండయ్య, మరో 12 మందిని కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్వర్వులు అందినట్లు ఆమె తెలిపారు. రైతులను ఆదుకునే విధంగా కృషి చేస్తానని ఆమె వివరించారు.

ప్రతిపక్షాలు ఒక్కటైనా గెలిచేది జగన్

రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పక్షాలు ఒక్కటైనా గెలిచేది జగనేనని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణిలు అన్నారు. మండలం కురుడు సచివాలయం నందు వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంకు వీరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 2019లో ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెలవేర్చిన మన జగనన్న పాలన గురించి ప్రతి గడపలో తెలియజేయడమే వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తిలక్ తెలిపారు. ముందుగా లబ్ధిదారుల సమాచార పట్టిక (డిస్‌ప్లే)ను అవిష్కరించిన అనంతరం వైయస్సార్సీపి జెండాను స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడుతో కలిసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే మరలా 2024 ఎన్నికల్లో వైకాపాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో అందరినీ కలిసి ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం సత్యరాజు స్థానిక నాయకులతో కలిసి పల్లినిద్రచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమ సుందరరాజు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రొక్కం సూర్యప్రకాష్, పొన్నాన మోహనరావు, స్థానిక సర్పంచ్ కోతి చిన్నారావు, ఎంపీటీసీ చుక్క లోకనాథం, నందిగాం ఎంపీపీ శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీ దుక్క రోజా రామక్రిష్ణ, జేఎస్‌సీ కన్వీనర్ గద్దవలస నాగభూషణరావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, కాళ్ళ సంజీవరావు, సింగుపురం వినోద్, హనుమంతు గోవింద్, ఈవోపీఆర్‌డీ రామారావు, యంఎల్‌వో తారక్ పాల్గొన్నారు.

డిసెంబర్ 26 నాటికి క్లైములు పూర్తి : డీఅర్ఓ గణపతిరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వచ్చే నెల 26వ తేదీ నాటికి ఓటర్ల జాబితాకు సంబంధించిన అన్ని క్లైములు పూర్తి చేస్తామని డీ.అర్.ఓ ఎం. గణపతి రావు అన్నారు. వైఎస్ఆర్సీపీ, టిడిపి మినహా మిగిలిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఏ) ల జాబితాలు ఇంకా అందజేయలేదని, వాటిని జిల్లా ఎన్నికల అధికారి వారికి త్వరగా అందజేయాలని కోరారు. తన కార్యాలయంలో 19వ జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫారం 6, 7, 8లకు సంబంధించి జిల్లాలో 10,728 దరఖాస్తులు వచ్చాయని, వాటిని త్వరిత గతిన పరిష్కరిస్తామన్నారు. కొత్తగా 72,711 మంది ఓటర్లుగా నమోదయ్యారని, పాత జాబితాలో 42,020 మందిని తొలగించామని, ఇందులో 22,454 మంది మృతి చెందిన వారున్నారని చెప్పారు. క్లైములు స్వీక రించేందుకు డిసెంబర్ 9వ తేదీ ఆఖరని, అలాగే డిసెంబర్ 2, 3వ తేదీల్లో క్లైములు స్వీకరించేందుకు ఆయా బూత్ లలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మార్పులు, చేర్పులతో ఓటర్ల జాబితా ప్రక్రియ వచ్చేనెల 26వ తేదీ నాటికి పూర్తి చేస్తామని డిఆర్ఓ స్పష్టం చేశారు. సమావేశంలో రౌతు శంకర్రావు, (వైఎస్ఆర్సిపి), పీఎంజే బాబు (టిడిపి), గోవింద మల్లిబాబు (కాంగ్రెస్), సోమేశ్వరరావు (బీఎస్పీ), కోరాడ అప్పలరాజు (బిజెపి) తదితరులు ఉన్నారు.

అక్కురాడలో నూతన సచివాలయ భవన ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - జలుమూరు : మండలం అక్కురాడ గ్రామంలో బుధవారం నూతన గ్రామ సచివాలయ భవన ప్రారంభోత్సవం జరిగింది. రూ.25 లక్షలతో ఈ భవన నిర్మాణం చేపట్టినట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, సర్పంచ్ చల్ల నారాయణమూర్తి, సచివాలయం కన్వీనర్ చెంచల ఆదినారాయణ, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్, మండల పార్టీ అధ్యక్షులు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గురువారం 23, నవంబరు 2023

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - పలాస : మండలం నీలావతి గేటు సమీపం జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్ద నీలావతి గ్రామానికి చెందిన బొంగు సుందరరావు (37), మిన్నారావు(40) అక్కడిక్కడే మృతి చెందారు. స్థానికులు, కాశీబుగ్గ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు పలాస మండలం పెద్ద నీలావతి గ్రామానికి చెందిన బొంగు సుందరరావు, మిన్నారావులు కలిసి కాశీబుగ్గ నుంచి గ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా నీలావతి రైల్వే గేటు సమీపం జాతీయ రహదారి వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ బలంగా ఢీకొట్టడంతో సుందరరావు, మిన్నారావులు లారీ చక్రాలు క్రింద నలిగిపోయి అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనా జరిగిన విషయాన్ని తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు మృతదేహాల వద్ద కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మిన్నారావు సుమారు పదేళ్ళ క్రితం ఒడిషా రాష్ట్రం పర్లాఖిముండి నుంచి వలస వచ్చి మేస్త్రి పనులు చేస్తూ పెద్ద నీలావతి గ్రామానికి చెందిన సొర్రా వనజాక్షిను వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి పెద్ద నీలావతి గ్రామంలో నివాసం ఉంటున్నాడు. మృతుడుకు బార్య సొర్రా వనజాక్షి, ఒక కుమారై ఉన్నారు. బొంగు సుందరరావు గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతుడుకు బార్య గీత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ పోలీసులు తెలిపారు.

లక్ష్య సాధనలో అలుపెరుగుని కృషి చేయాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రతీ విద్యార్థి తమ లక్ష్య సాధనలో అలుపెరుగని కృషి చేయాలని వైసిపి సిఈసి సభ్యురాలు, ధర్మాన పద్మప్రియ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ, ఎస్.వి.సి.టి ఆధ్వర్యంలో భవిష్యత్తు ట్రస్ట్‌తో కెరిర్ ఫేమ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఈసి మెంబర్, పద్మప్రియ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ఉపయోగపడే విధంగా విభిన్న విభాగాల నుండి మేధావులను తెచ్చి, విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వటం ద్వారా ట్రస్టులు మంచి కార్యక్రమానికి ఆలోచన చేస్తున్నాయని తెలిపారు. ఈ సంధర్భంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎస్.వి.సి.టి ముద్రించిన పుస్తకాన్ని పద్మప్రియ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురలీధర్, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసిహెచ్‌బి.గుప్తా, రాజాపు అప్పన్న, కళాశాల ప్రిన్సిపాల్, నారాయణస్వామి, నేవల్ కమాండర్, కె.ఎల్.రావు, జీమ్స్ ప్రొఫెసర్, ఆర్.అరవింద్, భవిష్యత్ సిఈవో, విజయకృష్ణ, డా.గొలివి మోహన్, ఎస్.వి.సి.టి ప్రతినిధులు, కె.రవీంద్రనాథ్, సదాశివుని కృష్ణ, డి.రమేష్; ఎస్.రామారావు, కరుణశ్రీ, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్, శిమ్మ నేతాజీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, ఎం.ఆర్.జ్యోతి ఫ్రెడరిక్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

దళిత శంఖారావం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ఈనెల 24వ తేదీన జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీసెల్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో నిర్వహించనున్న దళిత శంఖారావం సభను విజయవంతం చేయాలని ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు దువ్వారపు సింహాచలం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు పై దమనకాండకు నిరసనగా దళిత శంఖారావం నిర్వహిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశించిన సమసమాజం సామాజిక న్యాయాన్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలను నాలుగున్నరేళ్లుగా ఇక్కట్లు పాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలనను వ్యతిరేకిస్తూ టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి దళితులంతా ఏకం కావాలని, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. అనంతరం దళిత శంఖారావం సభకు సంబందించిన కర పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల దళిత నేతలు దేవాది సింహాద్రమ్మ, బోర అప్పారావు, ఉర్జాన కొండలరావు, ఉర్జాన రాము ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఆరాధ్యుడు వైఎస్ జగన్

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలుగా ఆదుకుంటూ అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ, అన్ని వర్గాలకు సంక్షేమం అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరాధ్యుడని కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి అన్నారు. కంచిలి మండలం రేఖాదేవిపురంలో జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎంఎస్‌పల్లి సర్పంచ్ కొనవల సురేష్‌తో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ఇంత వరకు ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిజాయితీగా పరిపాలిస్తున్న వైఎస్ జగన్ రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు. వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన నాయకులు ఈ రాష్ట్రానికి అవసరం లేదని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు నిరంతరం అండగా ఉంటున్న వైఎస్ జగన్ పెత్తందారి వర్గాలకు కునుకు పట్టనియడం లేదని అన్నారు. జగన్‌ను ఆశీర్వదించి వచ్చే ఎన్నికల్లో పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ సీనియర్ కార్యకర్త కృష్ణారావు వైకాపాలోకి ఆహ్వానించారు.

బీజేపీవి రైతు వ్యతిరేక విధానాలు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నాజీరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : కేంద్రం ప్రభుత్వం రైతులకు, కార్మికులకు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపిని దించాల్సిన అవసరం ఆసన్న మైందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్య దర్శి సనపల అన్నజీ రావు అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. అన్ని వర్గాలకు వ్యతిరేకంగా, వినాసకర కార్పొరేట్ కు అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించడమే మార్గమని ప్రకటనలో పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు చట్టాలను, రైతులు చేసిన వీరోచిత పోరాటాలకు తలోగ్గి రద్దు చేసిందని, ఆ సందర్భంలో కనీస మద్దతు ధర కు చట్టబద్ధత కల్పిస్తామని, విద్యుత్ ప్రైవేటు బిల్లును వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ప్రజల ఆస్తులైన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, వాడ రేవులు, రైల్వేలు, విద్యుత్, విమానా శ్రయాలు, ఎల్ఐసి జాతీయ రహదారులను ప్రభుత్వ సంస్థలు అప్పుల్లో ఉన్నాయన్న నెపంతో అదాని, అంబానీ వంటి కార్పొరేట్లకు అప్పగించి వాళ్లకు వేల కోట్లు రుణమాఫీ చేస్తున్న వైనం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధా నాలకు నిదర్శనం అని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక ప్రభుత్వం, రైతు వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రైతు వ్యతిరేక విధానాల సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. బిజెపిని తరిమికొట్టి, కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిరాభి వృద్ధి సుపరిపాలన అందుతుందని అన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలు మారాలి అంటే కాంగ్రెస్ పార్టీ రావాలి అని అన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా ఆంగ్లం భోదించాలి

డీఈవో వేంకటేశ్వరరావు



విశాలాంధ్ర - నరసన్నపేట : పాఠశాల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆంగ్లం భోదించాలని జిల్లా విద్యాశాఖాధికారి, వేంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు జరుగుతున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నరసన్నపేట, పోలాకి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 60 మంది ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఈవో, వేంకటేశ్వరరావు మాట్లాడుతూ కన్న తల్లి తన చిన్నారులకు మాతృభాషను ఎలా నేర్పుతుందో అలా విద్యార్థులకు ఆంగ్లం వ్రాయటం, మాట్లాడటం ఉపాధ్యాయులు నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, ఉప్పాడ శాంతారావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వేంకటరావు, రిసోర్స్ పర్సన్స్, కె.రమేష్ కుమార్ మోహనరావు, పాధ్యాయులు, సాయిశ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

జానపద ప్రాచీన కళలను గుర్తించాలి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : ప్రస్తుత మన జీవన విధానంలో జానపద ప్రాచీన కళలను గుర్తించి గౌరవించడం మన హింధువుల ధర్మమని పొందూరు మండలం, గారపేట ఆనందాశ్రమమం పీఠాదిపతులు శ్రీ శ్రీనివాసానందసరస్వతి స్వామి అన్నారు. ఆయన గురువారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయం ఎదురుగా సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనం, శోభాయాత్ర, సత్సంగ సమావేశం నిర్వహించారు. పలువురు భజన, పండర భజన, తప్పెటగుళ్ళు, కోలాటం, గరిడి, గంగిరెద్దులు, ఎరుకులపాట, బుడబుక్కలపాట, డప్పు కళాకారులు, హరికథ, బుర్రకథ, హరిదాసులు, మంగళవాయిద్యాలు, పారాయణ బృందాలు, శ్రీవారి సేవకులు, మేల్కొలు కళాకారులచే కళల ప్రదర్శనలు నిర్వహించారు. అంతకు ముందు స్వామిజీ స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్సంగ సమావేశంలో పాల్గొన్న భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, సనపల కరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లపై ఉన్నతాధికారిపై విచారణ

విశాలాంధ్ర - రణస్థలం : ప్రభుత్వ మద్యం దుకాణం సూపర్వైజర్, సేల్స్ మేనేజర్‌ల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఓ ఉన్నతాధికారి పై విచారణ నిమిత్తం ఎక్సైజ్ అండ్ ప్రొహిషన్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ వి.రామచంద్రరావులు రణస్థలం విచ్చేశారు. ఇటీవల ప్రభుత్వ మద్యం దుకాణదారులు సూపర్వైజర్లు సేల్స్ మాన్‌ల వద్ద బదిలీల నిమిత్తం ఓ ఉన్నత అధికారి 60 వేలు వరకు లంచం డిమాండ్ చేసినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. రణస్థలం మండలంలోని మద్యం దుకాణం సూపర్వైజర్‌ని పిలిచి ఒక్కొక్కరిగా ఆ ఉన్నత అధికారికి ఎంత ముట్ట చెప్పారు. ఇవ్వడానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా వివరాల సేకరించారు. మద్యం షాపుల యజమాని వద్ద కూడా ఒక నెల రెంటను అక్రమంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలి

పిఏసిఎస్ అధ్యక్షులు కెళ్లి జగన్ నాయకులు.

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వం రైతులుకు అందిస్తున్న పథకాలను రైతులు వినియోగించుకోవాలని సంతబొమ్మాళి మండలం పిఏసిఎస్ అధ్యక్షులు కిల్లి జగన్నాయకులు (గోవిందరావు) అన్నారు. బుదవారం సంతబొమ్మాళి పిఏసిఎస్ కార్యాలయం వద్ద రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో కూడిన సెనగ విత్తనాలను రైతులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో రైతులు అవసరమైన అన్ని సబ్సిడీ పథకాలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది మాధురి పాల్గొన్నారు.

రథయాత్ర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి ధర్మాన

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాధరావుని తన క్యాంపు కార్యాలయం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్ట. చంద్రపతి రావు, కార్యవర్గం సభ్యులు పసగాధ రామక్రిష్ణ, అమిరుల్లా బేగ్, బైరి నీలమప్పుడు, జంజూలూరి రామారావు, తిప్పాన గాంధీ, దామోదర కేశవ, ఇప్పిలి చిన్నారావు తదితర జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రికి మర్యాదపూర్వకంగా కలిసి పులగుచ్చాము, మెమోంటో, శాలువా తో గౌరవంగా సన్మానం చేశారు. డిసెంబర్ నెల 07, 08తేదీలలో ఇచ్ఛాపురం నుండి ప్రారంభం కానున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగలరావు యాదవ్ నాయకత్వం లో జరుగబోయే, రథ యాత్ర పోస్టర్ ను మంత్రి చేతులు మీదుగా ఆవిష్కరణ చేయించారు. బీసీ ల రాజ్యాధికారం కోసం మరో స్వతంత్ర పోరాట రాదయాత్రలో బీసీ లకు 90అసంబ్లీ, 13పార్లమెంట్ స్థానాలకు రాష్ట్ర రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని, జాతీయ పార్టీలు 275పార్లమెంట్ స్థానాలను బీసీ లకు సీట్లు కేటాయించాలి. ప్రటించిన మహిళా రిజర్వేషన్స్ బిల్లు లో బీసీ లకు మహిళా కోటా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన చేపట్టాలి. బీసీ లకు చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్స్ కల్పించాలని, తదితర డిమాండ్స్ తో కూడిన పోస్టర్ ను విడుదల చేశారు. అన్నీ పార్టీలలో పనిచేస్తున్న బీసీ నాయకులు, కార్యకర్తలు, అన్ని బీసీ సంఘాలు, అన్నిబీసీ కుల సంఘాలు, అన్నిబీసీ మహిళా సంఘాలు, బీసీ యువజన,బీసీ విద్యార్థి, బీసీ నిరుద్యోగ, బీసీ ఉద్యోగ, బీసీ విశ్రాంతి ఉద్యోగ, బీసీ రైతు సంఘాలు, బీసీ కళా సంస్కృతి సంఘాలు, బీసీ క్రీడా సంఘాలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని బీసీ సంఘాల నాయకులు కోరారు.

పలాస అభివృద్ధి రారాజు .. డాక్టర్ సీదిరి

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన శైలిలో వైద్యరంగంలో అనుభవం, మేధా శక్తితో అనతి కాలంలో పలాస నియోజక వర్గంలో తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటు న్నారు. వైసీపీ రాజకీయాల్లో అడుగు పెట్టిన వెంటనే 2019లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాపై పోటీ చేసి గెలుపొంది సంచలనం సృష్టించారు. ఎన్నికల ముందు నియోజకవర్గం ప్రజలకు తాను చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ వస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలిచిన నాటి నుంచి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆయనకు అత్యంత ప్రాధాన్యతను ప్రభుత్వంలో కల్పించారు. ఆయన ప్రత్యేక గుర్తింపును సి.ఎం వద్ద పొందుతున్నారని ఆయన ఇచ్చిన భరోసాతో డాక్టర్ సీదిరి మరింత దూసుకు పోతున్నారని ఆయన అభిమానులు భావిస్తున్నారు. నాలుగేళ్ల పదవీ కాలంలోనే పలాస నియోజక వర్గంలో అనేక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేపట్టడంతో నియోజక వర్గ ప్రజలకు మరింత దగ్గరయ్యారని ఆయన అనుచరులు భావిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం నెరవేర్చడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 50 కోట్ల రూపాయలతో పలాసలో కిడ్నీ ఆసుపత్రి మరియు పరిశోధన కేంద్రం, 700 కోట్ల రూపాయలతో శుద్ధజలం వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రిచే భూమిపూజ చేయించి పనులు పూర్తి చేసి ఆయన చేతుల మీదుగానే ప్రారంభానికి సిద్ధం చేయడం జిల్లాలో ఏ నాయకుడు

చేయలేని పనిని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు చేసి చూపిస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు. 100.09 కోట్ల రూపాయలతో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి అర్బన్ వాటర్ స్కీమ్ ఏర్పాటుకు భూమిపూజ, 12.5 కోట్లతో మంచినీళ్లపేట వద్ద జెట్టీ నిర్మాణానికి కృషి చేశారు. నియోజకవర్గంలో అతి ముఖ్యమైన బిటి రోడ్డు 21 కోట్ల రూపాయలతో కాశీబుగ్గ నుంచి వజ్రపుకొత్తూరు వరకు 19 కిలోమీటర్లు, అలాగే టెక్కలిపట్నం నుంచి నువ్వలరేవు వరకు 19 కోట్ల రూపాయలతో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పూండిలో జూనియర్ కళాశాల, బ్రహ్మణతర్లాలో మహిళా జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేశారు. 18 కోట్ల రూపాయతో కాశీబుగ్గ రైల్వే ఫ్లై ఓవర్ పనులు, 4.34 కోట్ల రూపాయల నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేయడంతో పాటు వారికి ఇళ్ల స్థలాలను కూడా కేటాయించారు. కోసంగిపురం వద్ద 2555 మందికి అతిపెద్ద జగనన్న కాలనీ, 150 ఎకరాలతో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణానికి భూములను కేటాయించేందుకు డాక్టర్ సీదిరి అప్పల రాజు కృషి చేశారు. అంతే కాకుండా 61 ఎకరాలతో రామక్రిషా ్ణపురం వద్ద పారిశ్రామికవాడ ఏర్పాటుకు సన్నాహాలు మొదలు పెట్టారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 3 అర్బన్ హెల్త్ సెంటర్లను ఏర్పాటుకు మంత్రి చొరవ చూపారు. సుమారు 100 కోట్ల రూపాయల నిధులతో నాడు నేడు ఫేజ్-1 మరియు 2లో పాఠశాలలు, ఆసుపత్రుల పునరుద్ధీకరణకు నిధులు మంజూరు చేయించారు. నియోజక వర్గంలో 30 కోట్ల రూపాయలతో 88 సచివాలయ భవన నిర్మాణాలు, ఇతర నిధులతో ఆర్.బి.కెలు, వైఎస్ఆర్ క్లీనిక్‌లు ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసిన ఘనత మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకే దక్కుతుందని పలువురు పేర్కొంటున్నారు. దీనిలో భాగంగా ఇటీవల పలాస మండలం అల్లుకోలలో నిర్మించిన సచివాలయ సముదాయ భవనాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. రెంటికోట గ్రామంలో సచివాలయ భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలాస రెవిన్యూ డివిజన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి, 90 కోట్ల రూపాయలతో పెంచిన తిత్లీ తుఫాన్ పరిహారంను రైతులకు అందజేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఆధునీకరణకు 5 కోట్ల రూపాయలు, 4 కోట్ల రూపాయలతో మందస రోడ్ల విస్తరణ పనులు మంత్రి డాక్టర్ సీదిరి స్వయంగా పర్యవేక్షించి పూర్తి చేయిం చేందుకు దోహద పడ్డారు. పలాస ప్రభుత్వాసుపత్రిలో శాశ్విత ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు 5 కోట్ల రూపాయలతో అదనంగా రెండు అంతస్తుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నారు. గత తెలుగుదేశం పాలనలో అర్థంతరంగా వదిలేసిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి 900 మంది లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవడం పలాస నియోజకవర్గ అభివృద్ధి రారాజుగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును కొనియాడుతున్నారు.

డి పట్టా భూమి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : దళితులకు ప్రభుత్వం ఇచ్చిన డి పట్టా భూమిని కౌలుకు చేస్తూ, రికార్డులు ట్యాంపరింగ్ చేసిన వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేకుంటే డిసెంబరు 6 నుండి తహశీల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని బాధిత దళితుడు ముడిదాన భాస్కరరావు అధికారులను కోరాడు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు బాధితుడు మండల తహశీల్దార్ శ్రీకాకుళం వారికిచ్చిన పిర్యాదును పరిశీలిస్తే యిలా ఉన్నాయి. శ్రీకాకుళం మండలం సింగుపురం రెవెన్యూ గ్రామంలో పాత సర్వే నెంబరు 1892/పి, కొత్త సర్వే నెంబరు 405-1లో విస్తీర్ణం 1.50 ఎకరాలు భూమికి పాత్రునివలస గ్రామానికి చెందిన ముడిదాన గురయ్యకు ప్రభుత్వం డి పట్టా మంజూరు చేసింది. తన తండ్రి మరణించినందున ఆ భూమి వారసత్వంగా ముడిదాన భాస్కర రావుకు దఖలు పడింది. కొంత కాలం భూమిని సాగు చేసి కుటుంబంతో జీవనోపాధి కోసం వలసవెళ్లారు. ఆ సమయంలో మున్సబ్ పేట గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి కౌలుకు ఇవ్వడంతో కొంతకాలం కౌలు సక్రమంగా ఇవ్వడం జరిగింది. కొన్నాళ్లుగా కౌలు డబ్బులు ఇవ్వకపోవడంతో పాటు ఆ భూమి మాదే అంటూ ఎదురు తిరుగుతూ బెదిరిస్తున్నారని, వారి పేర్లుతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందేశారు. అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, లేకుంటే డిసెంబరు6వ తేదీ నుండి న్యాయం జరిగే వరకూ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమం చేపడతామని ఆ పిర్యాదులో పేర్కొన్నారు.

ఎర్రన్న విద్యా సంకల్పం కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఎర్రన్న విద్యా సంకల్ప దీక్ష కార్యక్రమానికి, సవలాపురపు వెంకటరమణ మాదిగ, తండ్రి క్రీ:శే: సవలాపురపు అప్పల సూరయ్య వర్ధంతి సందర్భంగా ఆజాద్ కా అమృత్ స్వర్ణోత్సవ కార్యక్రమంలో భాగంగా ఒక దినపత్రిక లో వచ్చిన ఆర్టికల్స్ ని ఒక పుస్తకల రూపంలో తయారు చేసి, ఆనాడు భారతదేశ స్వతంత్ర కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల చరిత్ర ను మనదేశ భావి భారత పౌరులకు ఒక సూచిగా, శ్రీకాకుళం లో ఉన్న గిడిగు రామ్మూర్తి రీడింగ్ రూమ్, యర్రన్న విద్యా సంకల్పమ్, విద్యార్థి డిగ్రీ కాలేజీ, గొంటి వీధిలో డా. జామి శంకర్ కి ఈ పుస్తకాలను., సవలపురపు వెంకటరమణ మాదిగ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పి. భాగ్యలక్ష్మి, వీటీ నాయుడు, ఎస్. లక్ష్మి, ఎస్. గోపినాథ్, ఎస్. భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపి రామ్మోహన్ నాయుడు పలాసకు చేసిన అభివృద్ధి ఏమైన ఉందా..?

- మత్స్యకారులకు మీరు చేసిన అభివృద్ధి ఏది..
- మత్స్యకారుల కోసం మాట్లాడే అర్హత టీడీపీకి లేదు.
- మత్స్యకార నాయకుడు, జిల్లా వైకాపా సాంస్కృతిక అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా పనిచేస్తున్న గౌతు శిరీష రాజకీయ అవివేకంతో కూడిన ?నాయకురాలని ఆమె మాటలు పట్టుకుని జిల్లా ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెనకేసుకుని మంత్రి అప్పలరాజుపై అవాక్కులు చవాక్కులు మాట్లాడుతున్నారని కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎంపిగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని శ్రీకాకుళం జిల్లా మత్స్యకార నాయకులు, జిల్లా వైకాపా సాంస్కృతిక అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ వారి తీరు పై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. బుధవారం వజ్రపుకొత్తూరు వైకాపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం నాయకులు కొల్లు రవీంద్ర రాజకీయాలు మాట్లాడ లేదని అన్నారు.ఒక మత్స్యకార కుటుంబం వచ్చిన ఆయన తోటి మత్స్యకారుడి కోసం దిజారి మాట్లాడారని అన్నారు.పలాస నియోజకవర్గం వచ్చి రవీంద్రకు మాట్లాడే అర్హత లేదని తెలిపారు. దశాబ్ధాల కాలం రాజకీయ చరిత్రలో మత్స్య కారులకు మంచి చేసే నాయకుడు,వారి ఆర్థిక అసమానతులు తొలగించేలా చూసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రతి మత్స్యకారుడు చెప్పగలడని అన్నారు. పలాస నియోజకవర్గంలో ప్రతి మత్స్యకార కుటుంబం బాగుపడాలని చూస్తున్న నాయకుడు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అని అన్నారు.మా మంత్రి కోసం మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. శాఖాపరంగా ప్రతి జిల్లాకు ఒక పోర్టు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు వేసినవి నిర్మాణం అవుతున్న విషయం వారి కళ్ళకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత పలాస వచ్చి కిడ్నీ ఆసుపత్రికి, రూ. 700 కోట్ల ఇంటింటికి మంచి నీటి పథకాని శంకుస్థాపన చేసి నాలుగేళ్ళులో పూర్తి చేసి ఆయన చేతుల మీదుగా వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభం చేయగలిగే సత్తా ఉన్న నాయకుడు రాష్ట్రంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. తెలుగుదేశం

చరిత్రలో ఏ రోజైనా ఇలాంటి పెద్ద ఎత్తున ప్రాజెక్టులు టీడీపీ హయాంలో శంకుస్థాపన చేసి ప్రారంభం చేసిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఉంటే దమ్ముంటే చెప్పండని సవాల్ విసిరారు.పలాస నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అది చూసి శిరీష కుళ్లిపోతుందని అన్నారు.పలాస నియోజకవర్గంలో ఒక మత్స్యకారుడుకి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన ఘనత వైఎస్ కుటుంబానిదే అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో మత్స్యకారులకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అడిగితే మీకెందుకు అని కింజరాపు అచ్చెన్నాయుడు,గౌతు శ్యామసుందర శివాజి తూలాడిన విషయాన్ని గుర్తు చేశారు.చంద్రబాబు మత్స్యకారుడికి తోలు తీస్తాను అన్నప్పుడు కొల్లు రవీంద్ర ఎందుకు బాబుని ప్రశ్నించలేదని అడిగారు. సామాన్యుడైన మత్స్యకారుడు రాష్ట్ర మంత్రిగా ఎదిగితే గౌతు కుటుంబం తట్టుకో లేక రాజకీయ విమర్శలు చేయించడానికి రోజుకొక నాయకుడిని తెచ్చి విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. మాజీ ఎమ్ఎల్ఏ గౌతు శివాజీ హయాంలో గొప్పిలి నుండి పలాస ఇందిరా చౌక్ వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిర్మాణం చేసుకోలేదని జగనన్న ప్రభుత్వం రాగానే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పూర్తి చేశారని అన్నారు.అలాగే కాశీబుగ్గ నుండి అక్కుపల్లి మీదుగా వజ్రపుకొత్తూరు రహదారి నిర్మాణం, వజ్రపుకొత్తూరు నుండి బెండి గేటు మీదుగా టెక్కలిపట్నం రహదారి విస్తరించడానికి ప్రణాళికలు వేయడమే కాకుండా పనులు కూడా చేపట్టడం టీడీపీకి కనిపించడం లేదా అని అన్నారు .పలాస ఇందిరా చౌక్ నుండి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు 80 అడుగుల రోడ్డు విస్తీర్ణం చేసి నిర్మించడం మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.అన్ని వర్గాలకు ఏక కాలంలో న్యాయం చేస్తూ ముందుకు పోతున్న నాయకుడు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అని అన్నారు.ఒక మత్స్యకారుడిగా శ్రీకాకుళం జిల్లాకి తలమానికమైన రూ 4362 కోట్ల తో మూలపేట వద్ద పోర్టు నిర్మించడంలో కీలకమైన పాత్ర పోషించిమ వ్యక్తి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. అలాగే మంచినీళ్ళపేట నువ్వలరేవు వద్ద జట్టి నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రజల కోరిక మేరకు ఇప్పుడు హార్బర్ గా రూపాంతం చెందేలా ప్రణాళిక వేసిన నాయకుడు అన్నారు.నిన్న మొన్న శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెం వద్ద హార్బర్ కు శంకుస్థాపన చేసిన నాయకుడు డాక్టర్ సీదిరి అప్పలరాజు అని అన్నారు.తెలుగుదేశం హయాంలో మత్స్యకారుడి కోసం ఒక్కటంటే ఒక్కటి మంచి పని చేశారని కొల్లు రవీంద్ర చెప్పలగరా అని ప్రశ్నించారు.వాస్తవాలు ప్రజలు తెలుసుకుంటున్నారు కాబట్టే తెలుగుదేశం నాయకులను ఛీ కొడుతున్నారు.అది తట్టుకోలేక వలస నాయకులను తెచ్చి పలాసలో మీటింగులు పెట్టించి తెలుగుదేశం నాయకురాలు గౌతు శిరీష పైశాచిక ఆనందాన్ని పొందుతుందని అన్నారు.2024 తరువాత కారంచెడు వెళ్లి పేరు మార్చుకుని బతకాల్సిందే అని తీవ్రస్థాయిలో విమర్శించారు. శ్రీకాకుళం ఎంపి గా కింజరాపు రామ్మోహన్ నాయుడు 9 సంవత్సరాలు పాలించి ఏమిచేశారో చెప్పాలని అడిగారు. స్టీల్ బెంచీలు తప్ప చేసింది ఏమి లేదని అన్నారు.తండ్రులు పేరులు చెప్పి రాజకీయాలు చేసే మీరు మీ తండ్రులు కూడా ఈ ఉద్దానానికి, పలాస నియోజకవర్గం ప్రజలు చేసిన మేలు ఏమి లేదని అన్నారు.ఒక మత్స్యకారుడు,అందులో విద్యావంతుడు తనదైన శైలిలో అభివృద్ధి చేసుకుని పోతుంటే పెంతందారి వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఒక సామాన్యుడిపై అక్కసుతో లేనిపోని మాటలు పేలితే చాకా తీవ్రస్థాయిలో స్పందిస్తామని ఎంపి రామ్మోహన్ నాయుడికి హెచ్చరించారు. సుదీర్ఘ తీరప్రాంతలో అభివృద్ధి చూసి మాట్లాడాలని టిడిపి నాయకుడు కొల్లు రవీంద్రకు హితవు పలికారు.నీ ప్రాంతంలో మచిలీపట్నం లో అభివృద్ధి చూసి మాట్లాడాలని కోరారు. మత్స్యకారులంతా డాక్టర్ సీదిరి అప్పలరాజు తోనే ఉన్నారని,ఉంటారని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. కొండల రాజు అంటు టిడిపి నాయకులు మీ వెనుక ఉన్న వారే పెద్ద అవినీతి పరులని అన్నారు.సైకిలుకి దిక్కులేని వాల్లు ఇప్పుడు కారుల్లో తిరుగు తున్నారు అంటే ఎంత అవినీతి చేశారో,ఎన్ని కొండలు మింగారో తెలుసుకుని మాట్లాడాలని అన్నారు.అవినితి పరులను వెనక వేసుకుని ఎదుటి వారిపై బురద జల్లే మీకు తొందరలోనే బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు.

సంక్షేమం కోసం జగనే రావాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : రాష్ట్రంలో ఎన్నడూ లేని రీతిలో ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వై.సి.పి పాలక పక్షానిదే అని జెడ్పీ ఛైయిర్‌పర్సన్ పిరియా విజయ, మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎమ్మెల్సీ నర్తు రామారావులు అన్నారు. బుధవారం మండపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ పిట్ట శేషమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్పీపి బోర వుష్ప, జెడ్పీటీసి ఉప్పడ నారాయణమ్మలతో కలిసి, మున్సిపాలిటీ 5,6,11వార్డుల పరిధిలో కౌన్సిలర్ పరపటి మంజులత తదితరుల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైయిర్‌పర్సన్ తదితరులతో కలిసి జెడ్పీ ఛైయిర్‌పర్సన్ ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన గూర్చి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరును గూర్చి అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీలో సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాల వివరములు లను డిస్ప్లే బోర్డు ద్వారా ఇచ్చిన పథకాలు పేర్కొంటూ ప్రత్యేక్షంగా, పరోక్షంగా మొత్తం 26 కోట్ల 38 లక్షల రూపాయలు లబ్ధి దారుల ఖాతాలలో జమ అయినట్టు ఛైయింపర్సన్లు తెలియజేసారు. వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందించిన సేవలు, సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయిక్, పాతిర్ల రాజశేఖర్, జే.సి.ఎస్ కన్వీనర్ సాలిన డిల్లీ, మున్సిపల్ కమిషనర్ నల్లి రమేష్, నీలాపు ఢిల్లీ, కిరణ్, షఫీ, కోటి, సయ్యద్ సుల్తాన, ఆశి పురుషోత్తం, మామయ్య, కారంగి మోహన్ రావు, ఉప్పాడ రాజు, నర్తు శివాజీ, దక్కత నూకయ్య, రంపత్ని చిట్టిబాబు, ఆర్పీలు పాల్గొన్నారు.

సూక్ష్మ మెలకువలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - నెల్లిమర్ల : భవిష్యత్ లో విద్యార్థులకు మంచి ప్యాకేజీ గల ఉద్యోగం పొందాలంటే జ్ఞానం, నైపుణ్యం, సామర్థ్యం, నడవడిక ఉండాలని రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి అన్నారు. బుధవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు సూక్ష్మ మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విశాఖ పట్నం గాయత్రి విద్యా పరిషత్‌కు చెందిన ప్లేస్మెంట్ సెల్ అధికారి డాక్టర్ పి.వెంకటరావు స్మార్ట్ కేరీర్ డెవలపెమెంట్ గోల్స్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీడ యొల్, డాక్టర్ దేవికారాణి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

26న రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాజ్యాంగ దినోత్సవంను ఈ నెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 26వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

కులగణన సర్వేతో అభివృద్ధి

విశాలాంధ్ర - వంగర : వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకొనే లక్ష్యంతో ఈనెల 27 నుంచి కులగణన ప్రారంభం కానుందని,సర్వే వారం రోజుల్లో పూర్తి చేయాలని,దీనివల్ల అన్ని కులాల వివరాలు,వారికి అభివృద్ధిచేపట్టే అవకాశం ఉంటుందని ఎంపీపి సురేష్ ముఖర్జీ, ఎంపీడీవోలు శాషిభూషన రావు,జి.భాస్కరరావులు సచివాలయ సిబ్బందికి అదేశాలు జారీ చేశారు.బుధవారం నాడు వంగర మండలపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వీరు తగు సూచనలు చేశారు. స్వాతంత్ర్యం సిద్దించిన నుండియు ఎన్నడూ జరవలేదనిఎంపీపి అన్నారు.ఏయే సామాజిక వర్గం ఎంతమంది ఉన్నది తెల్చటానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కులగణ న సర్వే చేయిస్తున్నారని పేర్కొన్నారు.బీసీ, ఓసి,ఎస్.సీ,ఎస్ టీరెడ్డిక,రెడ్డి,తెలగ, తదితర కులాలనిగ్గు తేల్చేందుకు చేపట్టాలని సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న సర్వే ను వారం దినాల లోపుపూర్తికి సచివాలయం సిబ్బంది,గ్రామాల్లో వార్డు వాలంటీర్లు ప్రత్యేకంగా, ఇంటింటికి వెళ్లి పూర్తిచేయాలని అదేశాలు జారీ చేశారు.గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ద్వారా కులగణన సర్వే జరుగనున్న దీనికి యంత్రాంగం సిద్ధం కావాలని కోరారు. నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సామాజిక స్థితిగతు లను తెలుసుకోవడం కోసం కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను రూపొందించడానికి, సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఈ సర్వే వివరాలు దోహదవడతాయని పేర్కొన్నారు.

అలుపెరగని శ్రామికుడు జమ్మాన ప్రసన్న కుమార్

విశాలాంధ్ర - బెలగాం : ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ తన పర్యటనలో భాగంగా డికె పట్నం పంచా యతీ సర్పంచ్ ఎర్రప్ప దొర అడారు సర్పంచ్ తిప్పన్న పంచాయతీ గిరిజనులు పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో సుదీర్ఘ న్యాయ పోరాటం తరువాత ఈ మధ్యనే కోర్టు సానుకూల తీర్పుతో పేద గిరిజనుల కళ్ళల్లో ఆనందం కలగడం పట్ల అమిత ఆనందముతో పేద గిరిజనుల నాయకుడు, అలు పెరగని శ్రామికుడు జమ్మాన ప్రసన్న కుమార్ సేవలను కొనియాడుతూ అభినందించడంతో పాటు, హర్షధ్వానాలతో వారిని ఊరేగింపుగా తీసుకొని వెళ్ళి అభినందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కావాలనే దానిపై ప్రజలకు వివరిస్తూ అదే విధంగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పేద గిరిజనులకు అనేక సంక్షేమ పథకాలు అందించడంలో భాగంగా పేద గిరిజనులకు పోడు భూములపై శాశ్వత భూ హక్కు కల్పించడం, గిరిజన అటవీ భూమి సాగు చేసే వారికి కూడా రైతు భరోసా కల్పించడం, భూమి లేని గిరిజనులకు అటవీ భూములపై హక్కు డి పట్టా భూములు మీద హక్కులు కల్పించడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో వారే ఈ ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా రావాలని గిరిజన కుటుంబాల ప్రజలు కోరుకోవడం జరిగింది. గిరిజనుల పలు భూసమస్యలకు సంబంధించి వారి యొక్క ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లిప్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన డిఇవో

విశాలాంధ్ర - జామి : మడంల కేంద్రమైన జామిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగు తున్న లిప్ శిక్షణా తరగతుల శిభిరాన్ని జిల్లా విద్యాశా ఖాధికారి లింగేశ్వరరెడ్డి బుధవారం అకస్మికంగా తనిఖీ చేసారు. శిక్షణ జరుగుతున్న గదికి నేరుగా వెళ్ళి బోధనా విదానాన్ని పరిశీలించారు. అక్కడ శిక్షణకు వచ్చిన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సబ్జెక్‌ను మరింత ఉన్నతంగా విద్యార్థులకు బోధన చేసేందుకు లిప్ కార్యక్రమం ఉపయోగాలను వివరించారు. బుధవారం ప్రణాళికలో భాగంగా ఇంగ్లీస్ సబ్జెక్ట్‌పై లిప్ శిక్షణ జరుగుతుండడంతో ఉపాధ్యాయులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం వివరాలకు ఎంఇవో జయశ్రీ వివరించారు. ఈకార్యక్రమంలో ఎంఇవో-2 గంగరాజు, పాఠశాల హెచ్ఎం అబ్దుల్ రహమాన్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో తరగతి గదులు ప్రారంభం...

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం విజ్ఞాన భారతి పాఠశాలలో వైజాగ్ రౌండ్ టేబుల్, వైజాగ్ లేడీస్ కార్నర్ భారతీయ విద్యా కేంద్రం సంయుక్తంగా నిర్మించిన మూడు తరగతి గదులు మరియు టాయ్లెట్ బ్లాక్ బుధవారం. ఛైర్మన్ తేజముత్యం ,ఏరియా ప్రోజెక్టు కన్వీనర్ సందీప్ రెడ్డి ప్రార0భి0చారు. ఈ కార్యక్రమం, బివికె ఎస్టేట్ ఆఫీసర్ రమణ మూర్తి, ఇంజనీర్ సీతారామరాజు, పాఠశాల కరస్పాండెంట్ పాండురంగ, అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రధానాచార్య, సిబ్బంది,భవన నిర్మాణ కాంట్రాక్టర్ వీరబాబు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహించరాదు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : బెల్లుపడ సచివాలయంలో 12,13,14 వార్డులకు సంబందించి బాల్య వివాహం పై అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపల్ ఛైయిర్ పర్సన్ మాట్లాడుతు బాల్య వివాహాల వల్ల కల్గే అనర్థాలు తెలుసుకోవాలని, అటువంటి వివాహాలను ప్రోత్సహించరాదని అన్నారు. ఛైయిర్‌పర్సన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో వార్డు పరిధిలో బాల్య వివాహం పూర్తిగా నిర్మూలించాలని, బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించినా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రములో ఆర్పీలు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, మహిళా సంరక్షణ సిబ్బంది పాల్గొన్నారు

ఎంజీపురం-కొనక రహదారికి మోక్షం

రూ.4 కోట్ల నిధులతో శంకుస్థాపన

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం గిరిజన ప్రాంత మైన ఎంజీపురం నుంచి కొనక వరకు నాలుగు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించింది. రహదారి నిర్మాణానికి జెడ్పీ ఛైర్‌పర్సన్ పిరియా విజయ, ఎంఎల్‌సి నర్తు రామారావు, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న గిరిజనులకు రహదారి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మౌళిక సదుపాయాల కల్పనకు, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సకలాబత్తుల హరీష్, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాధం, ఎంఎంసి ఛైర్మన్ బతకల మోహనరావు, కోఆప్షన్ మెంబర్ వినోద్‌కుమార్‌పండా, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం నౌపడ సెక్టార్ లోని నౌపడ 1, 2 అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ పి డి, బి శాంతిశ్రీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెడుతున్న మెనూ, హాజరు పౌష్టికాహారం అందజేసిన రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ, బరువు తక్కువ కలిగిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడీ కార్యకర్తలు. కు సూచించారు. పౌష్టికాహారం సక్రమంగా అందజేస్తున్నారని అంగన్వాడీల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట సూపర్వైజర్ ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో సంస్కారభారతి విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - సోంపేట : స్థానిక సంస్కారభారతి డిగ్రీ విద్యార్థిని కుమారి బొడ్డ సృజన (బొరివంక) శ్రీసత్యసాయి రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీ 2023లో తృతీయ బహుమతి తెలుగు మీడియం కేటగిరిలో కాంస్య పథకం, ప్రశంసాపత్రం కైవసం చేసుకుంది. ఇంతటి ఘన విజయం సాధించిన ఈ విద్యార్థినికి కళాశాల ఛైర్మన్ వై.దేవరాజు, సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ నిమ్మన దాసు, డైరెక్టర్ బి.శ్రీనుబాబు, ఏఓ వి.పాపారావు, ప్రిన్సిపాల్స్ బి.శ్రీరామ్మూర్తి, బి.కవిబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోంపేట శ్రీసత్యసాయి సేవా సమితి అధ్యక్షులు టంకాల బాబాజీ బృందం కళాశాలకు వచ్చి పుష్పగుచ్ఛంతో సత్కరించి సాయి గాయత్రి మంత్రోపదేశం చేసి సోంపేట ప్రాంతానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు కళాశాలకు, కళాశాల యాజమాన్యంకు సిబ్బందికిప్రత్యేక అభినందనలు తెలిపారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం...

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలం నిమ్మాడ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గ్రానైట్ క్వారీ నుంచి అతిపెద్ద బండరాలను లారీపై పాలీస్ గ్రానైట్ ఫ్యాక్టరీకు తరలిస్తుండగా భారీ బండరాయి రహదారిపై పడింది. ఆ సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని వాహనదారులు వాపోతున్నారు. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో రోడ్డుపై పడి ఉన్న రాయిని తొలగించారు.

ఇక ఆట మొదలైంది

టెక్కలి నియోజకవర్గ తెలుగు యువత మహిళ అధ్యక్షురాలు పూజారి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : టిడిపి అధినేత చంద్రబాబునాయుడును ఎన్నికలు పూర్తయ్యే వరకు జైలుకే పరిమితం చేయాలన్న వైసీపీ కుట్రలు సాగలేదని టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ పూజారి శైలజ వ్యాఖ్యానించారు. మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధిలోని చిన్నహరిశ్చంద్రపురం, వింజాంపాడు తదితర గ్రామాల్లో అమె బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్ళి టిడిపి మేనిఫెస్టోకు సంబందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అందులో ఉన్న ఆరు పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. ఏ ఇంటి ఎంత లబ్ధి జరుగుతుందన్నది లెక్కలతో సహా శైలజ వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అమె మాటాడుతూ ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి నిత్యావసర ధరలు, ఇసుక, సిమెంట్, బస్సు, విద్యుత్ చార్జీలను పెంచుతూ దోపిడీ పాలనను సాగిస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో అరాచక వైసిపి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డేపల్లి మోహన్, హనుమంతు సూర్యనారాయణ, హనుమంతు శేషగిరి, హనుమంతు అప్పన్న, గురువెళ్ళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం తిలారు పంచాయతీలో మాజీ ఎంపీపీ తర్ర రామక్రిష్ణ అద్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

మానవత్వం.. పరిమళించింది

విశాలాంధ్ర - పలాస : సభ్యసమాజంలో ఎవరి పనులు వారే చూసుకొనే పరిస్థితుల్లో కొంతమంది మానవత్వం అప్పుడప్పుడు పరిమలిస్తుంటుంది. ఎదుట వ్యక్తి బాధ పడుతుంటే తమకు ఎందుకులే అనుకుంటున్న ఈ రోజుల్లో కొంత మందిలో మానవత్వం ఇంకా బ్రతికే ఉంది. నిండు గర్భిణీ బస్సులో ప్రయాణీస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ప్రసవ నొప్పులు రావడం ఆమె అనుభవిస్తున్న బాధను గమనించి అదే బస్సులో ప్రయాణీస్తున్న బ్రాహ్మణతర్లా సచివాలయ శిక్షణ నర్సు వనజాక్షి ఆమెకు సపర్యాలు అందించి బస్సులోనే సుఖ ప్రసవానికి కారకురాలైంది. విశాఖ నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న ఆర్టీసి బస్సులో ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లా సుర్లా గ్రామానికి చెందిన బి.జమునరెడ్డికి మార్గ మధ్యంలో నొప్పులు రావడంతో తల్లడిల్లిపోయింది. వెంటనే బస్సులో ఉన్న రిమ్స్‌లో నర్సు శిక్షణ పొందుతున్న వనజాక్షి ఆమె పరిస్థితిని గమనించి బస్సులో ఉన్న ప్రయాణీకులను దించి మగబిడ్డ పుట్టిన తరువాత 108కు ఫోన్ చేసి తల్లిబిడ్డలను పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపాడింది. ఈ సందర్భంగా బస్సులో ఉన్న ప్రయాణీకులతో పాటు జమునరెడ్డి కుటుంబీకులు నర్సు గువ్వాడ వనజాక్షిని అభినందించారు.

జగనన్న తోనే రాష్టాభివృద్ధి : జెడ్పీటీసీ సభ్యులు వసంతరెడ్డి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని సంతబొమ్మాళి మండలం జడ్పిటిసి పాల వసంపరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి అప్పారావు, మండలం పిఎసిఎస్ అధ్యక్షులు కె ల్లి జగన్ నాయకులు అన్నారు. మండలం, హనుమంతు నాయుడు పేట, లక్కివలస గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ కు జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని, సచివాలయాల ద్వారా, ప్రభుత్వ పాలన ప్రజలకు మరింత చేరువయ్యిందని అన్నారు. అనంతరం వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి, ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రజలకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు జీరు బాబురావు, గారు, మండల ,సచివాలయ కన్వీనర్ మోడీ భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ సి హెచ్ ప్రేమలీల, సర్పంచ్‌లు పాల మహేష్ రెడ్డి స్వామి, వైస్ సర్పంచ్ ధనుంజయ, పిఎసిఎస్ డైరెక్టర్ మార్పు నాగ భూషణ్, సర్పంచ్ ప్రతినిధులు సురాడ వెంకటేష్ , ముదిలి సంజీవ్, అంగ జనార్ధన, లచుమయ్య, వైకాపా నాయకులు, తంగి బాబురావు, కళింగపట్నం నాగరాజు,నీలకంతం,రెయ్యి ఆనంద్,సెక్రటరీ. అనిల్ ప్రభాస్, సచివాలయ సిబ్బంది, క్లస్టర్ వాలంటర్లు, గృహసారధులు, కన్వీనర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థినులు తమ సత్తా చాటారు. బి.ఏ హెచ్.ఈ.సిలో తెన్నేటి శ్రీజ 9.14% మార్కులు, బి.ఎస్సీ ఎం.పి.సిలో గుడియా జ్యోతి 9.53%, బి.జెడ్సీలో ఏ. శిరీష 8.94, బి.ఏ. హెచ్.ఓ.పిలో స్నేహ లిమ్మాయ్ 8.5% మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ రబీన్‌కుమార్ పాఢి ఆధ్వర్యంలో అధ్యాపకులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతు చదువులో రాణించడం ద్వారా సమాజంలో గుర్తింపు తగిన లక్ష్యాలను సునాయాసంగా చేరుకుని పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో ఉన్నత విద్యల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జెన్నా, సంతోష్, నాగేశ్వర రావు, దేవరాజు, ఈశ్వర రావు, వరప్రసాద్, బృంధావన్, దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.

శివపంచాక్షరితో మారుమ్రోగిన సోంపేట

శ్రీశయనుల ఆధ్వర్యంలో ఘనంగా తిరువీధి మహోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట పట్టణం శివపంచాక్షరితో మారుమ్రోగింది. బుధవారం సాయంత్రం సోంపేట పట్టణం శ్రీశయన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వేలాది మంది శ్రీశయనులు ఒకే వేదికపైకి చేరి పవిత్ర కార్తీక మాసంలో శివపార్వతుల సమేత నందన్న విగ్రహాలతో భారీస్థాయిలో తిరువీధుల కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది మహిళలు, పురుషులు తేడా లేకుండా శ్రీశయనులు ఐక్యతగా విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని విజయదుర్గా ఆలయం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు బయలుదేరిన ఊరేగింపు పట్టణంలోని 13 ఆలయాల్లో శివలింగాలను అభిషేకిస్తూ ఎంతో వైభవంగా సాగింది. పట్టణ శ్రీశయన సంఘ అధ్యక్షుడు రెల్ల నారాయణ సారధ్యంలో 14 శ్రీశయన హుండీలను కలుపుతూ వేలాది మందితో చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏ.వి.రామకృష్ణ, డాక్టర్ టి.వెంకటేశం, బీన ఆనంద్, పొడుగు కామేష్, శ్రీశయన హుండీల పెద్దలు పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో అనర్థాలు ఎన్నో

తహసిల్దార్ శేఖర్, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి

విశాలాంధ్ర - కవిటి : బాల్యంలో వివాహాలు జరిపితే ఎన్నో అనర్థాలు నెలకొంటాయని తాసిల్దార్ పి శేఖర్, ఎంపీడీవో పి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంఎస్కేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహ నిరోధక కమిటీ ఏర్పాటు చేశారు.బాల్యవివాహాలు జరిగితే కలిగే అనర్థాలు పై మహిళా పోలీసులు గ్రామస్థాయిలో తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ మజ్జి, సిడిపిఓ. పి.నాగరాణి, సూపర్వైజర్ జి.కృష్ణవేణి, పల్లవి, కవిటి మండల ఎం యస్ కే లు పాల్గొన్నారు.

సరుబుజ్జిల్లో ఎస్ఈబి ఆకస్మికదాడులు

20 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : దానాల వినోద్ 20 లీటర్ల నాటుసార రవాణా చేస్తూ పట్టుపడ్డాడు. సరుబుజ్జిలి మండలంలో సవలపురము జంక్షన్ వద్ద చిగురువలస గ్రామానికి చెందిన దానాల వినోద్ ఏపీ35ఎఫ్ 6929 బజాజ్ పల్సర్ బైక్ మీద దానాల రాము తో కలిసి అదే గ్రామానికి చెందిన ఓ ఆసామికి నాటు సారా రావణ చేస్తు ఎస్ ఈబికి చిక్కారు. రెక్కీలో రాము అనే వ్యక్తి పోలీసులకు చిక్కకుండా పారిపోయారని, వినోద్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆమదాలవలస స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది వైకుంఠ రావు, హేమసుందర్, పి. సత్యనారాయణ పాల్గొన్నట్లు తెలియజేశారు.

వైభవంగా భగవాన్ సత్య సాయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - జలుమూరు : భగవన్ సత్య సాయి జయంతి వేడుకలను భాగంగా జలుమూరు మండలం అల్లాడలో బాల వికాస్ కేంద్రంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, నగర సంకీర్తన చేపట్టారు. అనంతరం జరిగిన భజన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మరో మూడు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమలలో సాయి వ్రతాలు కూడా చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు.

వికలాంగునికి బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండల పరిషత్ ప్రాథమిక మోడల్ పాఠశాల చెందిన విద్యార్థులు పొదుపు చేసిన డబ్బులతో, ఒక వికలాంగునికి బట్టలు పంపిణీ చేశారు. నెల్లూరు నుంచి సంతబొమ్మాళి వచ్చిన వికలాంగ వికలాంగులకు బట్టలు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ లు తెలిపారు. విద్యార్థులు రోజు పొదుపు చేసిన డబ్బులు నుంచి, ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిశీలించిన జెసి నవీన్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం నౌపడ లో నిర్మితమవుతున్న మూలపేట పోర్టు నిర్వాసిత కాలనీ పనులను జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ బుధవారం పరిశీలించారు. రూ 35 కోట్లతో, 55 ఎకరాల్లో నిర్మితమవుతున్న కాలనీకి ఎర్త్ లెవెలింగ్ పనులు, గ్రావెల్ రోడ్డు పనులు ఎంతవరకు వచ్చాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కాలనీ సిద్ధం చేయించాలని సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, తాసిల్దార్ చలమయ్య ను ఆదేశించారు. డ్రైనేజీ, తాగునీటి సరఫరా పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ శాఖల అధికారులను ఆదేశించారు. కాలనీ లోని మౌలిక వసతులు, భవనాలు, పాఠశాలలు ఏర్పాటు వంటి విషయాలు మ్యాప్ ద్వారా అధికారులను అడిగి ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వేయర్లుసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

రక్తహీనత ఉన్న గర్భిణీల చికిత్సకు తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్ వినియోగించవచ్చు

విశాలాంధ్ర - బెలగాం : రక్తహీనత ఉన్న గర్భిణీల చికిత్స కొరకు తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనం వినియోగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు సూచించారు. జిల్లా ఆరోగ్య కార్యాలయంలో పార్వతీపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెదబొండపల్లి, బందలుప్పి, డోకిశీలకు చెందిన వైద్య సిబ్బందితో బుధవారం నిర్వహించిన సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతీ ఆరోగ్య కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందచేయాలని అన్నారు. సచివాలయాల వారీగా ప్రగతి నివేదికలను సమీక్ష చేసి పురోగతి లేని సిబ్బందికి తగు కారణాలు వివరించాలని, పునరావృతమైతే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భిణీల ఆరోగ్య సేవలకు సంబంధించి తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనం వినియోగించాలని ముఖ్యంగా రక్తహీనత గర్భిణీలకు ఆసుపత్రుల్లో ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్స్ ఇచ్చేందుకు ఇంటి నుండి నేరుగా ఆసుపత్రికి చేర్చేందుకు తల్లి-బిడ్డ ఎక్స్ప్రెస్ ఉపయోగించాలన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం (పిఎంఎంవివై) మొదటి కాన్పు, ఆడ శిశువు జన్మించిన రెండవ కాన్పుకు గర్భిణీలకు వర్తింపజేయాలని త్వరగా లబ్ధి పొందేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. మొదటి త్రైమాసికంలోనే గర్భిణీల రిజిస్ట్రేషన్ పూర్తి అవ్వాలన్నారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించాలన్నారు. ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్యానికి సంబందించిన హెచ్ బిఎన్సి, హెచ్బివైసి, సార్వత్రిక టీకా కార్యక్రమం, సాన్స్, ఐఎఫ్ఏ ద్రావణం తదితర కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలాన్నారు. వైద్య సిబ్బంది సర్వే జరిపి ఐదేళ్ళ లోపు పిల్లల్లో న్యూమోనియా లక్షణాలు గుర్తించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్స్ కు చికిత్స పూర్తి స్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించి రక్త హీనతను గుర్తించాలని ముఖ్యంగా కిశోర బాలికల్లో హీమోగ్లోబిన్ పరీక్షలు పక్కగా జరిపి ప్రతీ రోజూ ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించాలన్నారు. ఈ నెల 15 నుండి ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా సికిల్ సెల్ ఎనీమియా గుర్తించడం, కఫం పరీక్షలు జరిపి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం, పిఎంజెఎవై కార్డుల పంపిణీ, పెండింగ్ ఉన్నవారికి ఐడి క్రియేట్ చేయాలన్నారు. సిబ్బంది బయోమెట్రిక్ ముఖ హాజరు విధానం ద్వారా సమయానికి వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఆర్బీఎస్కే అధికారి డాక్టర్ డి. భాస్కరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు, ఎఫ్ డిపి నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, వైద్యాధికారులు శ్రీకాంత్, ఐశ్వర్య, అనూష, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, సిబ్బంది విజయలక్ష్మి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.